# సింగిల్ పేజీ కథలు

## ఎవరు అమాయకులు?

పట్టణానికి పంతొమ్మిది కిలోమీ దూరంలో చిన్నపల్లెలో కొత్తగా ప్రారంభి బ్యాంకుకి ఆఫీసరుగా వచ్చాడు పరమానందం.

మూడు రోజుల క్రితం బ్యాంకు రిబ్బను కట్ చేసుకునీ, తన బల్ల తనే సర్దుకొని, తన స్టెంట్ గోవిందంతో అన్నాడు హ్యాపీగా..

''గోవిందం ఊరి పెద్దలను పదిమందిని పి కురా..మీటింగ్ పెడదాం'' పది నిమిషాల్లో పెద్దలు, పిన్నలు, స్త్రీలు, వృద్ధులు అంతా శారు.

పిలవగానే అందరూ వచ్చినందుకు మురిసి పోతూ చెప్పాడు పరమానందం. ''మన గ్రామంలో బ్యాంక్ ప్రారంభమైంది. ఇక గ్రామానికీ, గ్రామ ప్రజలకు ఒక గొప్ప పౌ సౌకర్యం ఏర్పడింది. పొదుపు చేయని కుటు భవిష్యత్తులో చాలా కష్టాలు ఎదుర్కోవలసి వస్తు కాబట్టి మీరు తప్పక 'పొదుపు' అలవాటు చే వాలి. ప్రతి ఇంటి నుండి ఖాతా ఏర్పాటు చేయ అప్పుడే ఇల్లు..గ్రామం..దేశం బాగుపడతా రెండవ విషయం మీ పొలాలకూ, బర్రెలకూ, లకూ లోన్లివ్వడం జరుగుతుంది.''

దూరంగా వున్న గోవిందం, పరిగెత్తుతూ మానందం దగ్గరగా వచ్చాడు. పరమాన మాటలు వింటున్న జనం ఆశ్చర్యంగా, విచిత్ర చూశారు.

దగ్గరగా వచ్చి ''సార్! బర్రెలకూ, ఎద్దు కాదు సార్, లోన్ మనుషులకు ఇస్తారు'' చి చెప్పాడు గోవిందం.

చటుక్కున నాలుక కొరికి ''సారీ! అదే. మీరు కొనాలనుకున్న పశువులను చూపెట్టి, వేయించుకొని బ్యాంకు ఇచ్చే అప్పుతో వా కొనాలి. ఆ పశువుల వల్ల వచ్చే ఆదాయంతో భంగా సకాలంలో అప్పు తీర్చేయాలి సరేనా?!'' గాడు.

''సరే!'' అన్నట్లు పిల్లలతో సహా అందరూ లూపారు.

దగ్గరగా వున్న తొమ్మిదేళ్ళ పిల్లవాడిని అడి అసిస్టెంట్ గోవిందం. ''నువ్వెందుకు రా! ఊపావు?'' అని

''మా నాన్న మీరేం సెప్పినా తలూపమని, సాలా మంచోరనీ, అలా సేస్తే రేపో, యల్లు మాకు డబ్బులిస్తారని చెప్పారండి'' అన్నాడు వా

''అబ్బో! ఈ ఊరి జనం చాలా తెలివిగల రులుగా వున్నారు. వీరికి ముందే అన్ని విషయ తెలుసులాగుంది. మనం కష్టపడి అన్నీ వివ చెప్పాల్సిన పని తప్పింది'' అని అనుకొని మనసులో గొప్పగా ఫీలై నవ్వుకొన్నాడు గోవిందం.

మరుసటిరోజే బ్యాంక్ ఆవరణ జనంతో కిక్కిరిసి పోయింది. ఘాట్ రోడ్డులా మెలికలు తిరుగుతూ పొడుగాటి 'క్యూ' కట్టారు జనాలు లోన్ అప్లికేషన్ కోసం.

ఒక్కొక్కరూ రెండు, మూడు లోను అప్లికేషన్లు కావాలని గోల ఓ వైపు, ఊర్లో వున్న గేదెలు, ఎద్దులు, ఆవులు, మేకలు, గొర్రెలు...పందుల అరుపులు మరోవైపు.

హైదరాబాద్ సిటీ నుండి పల్లెకు వస్తూ..వర్క్ లోడ్ తగ్గుతుందని కలలు కన్న పరమానందంకు గుండె ఆగినంత పనైంది.

ఒక్కొక్కరినీ పిలిచి కొనాల్సిన పశువుల్ని చూసి, కొంటున్న వారి పేరుపై లోను రాసి, అమ్ముతున్న వాడి పేరు, ధర వివరాలన్నీ నోట్ చేసుకొని డబ్బు ఇస్తూ వచ్చాడు పరమానందం.

మెల్లకన్ను వీరయ్య రెండవసారి రావడం చూసి అడిగాడు పరమానందం ''ఏం వీరయ్యా ఇందాకే ఎద్దుని కొన్నావుగా, మరలా ఎందుకొచ్చావ్?'' అని

''ఆ ఎద్దు నా దగ్గరుందయ్యా. ఇప్పుడు నా ఎద్దు అమ్మనొచ్చినా ఈ రంగడికి అంటూ'' రంగడి వైపు చూపించాడు.

వాడినీ ఇందాక చూసినట్లు అనిపించి ''నువ్వు ఇందాక వచ్చావు కదూ!'' అడిగాడు.

''ఇందాక నా బర్రె అమ్మనొచ్చిన, ఇప్పుడు ఈరయ్య ఎద్దుకొనేందుకు వచ్చాను సారూ!'' చెప్పాడు రంగయ్య.

వచ్చినోళ్ళే మరలా మరలా వస్తున్నప్పుడు అర్థం కాక తలగోక్కొని ఎలాగోలా ఆ గందరగోళాన్ని ముగించాడు పరమానందం. దూరంగా ఇనుపకమ్మీని కాల్చి పశువులకు గుర్తులు వేస్తున్నాడు గోవిందం.

పశువుల కేకలు, పిల్లలగోల పిచ్చెక్కించాయి పరమానందానికి. ఆరోజు ఎలాగోలా ఆ కార్యం ముగిసింది.

మరుసటి రోజు ప్రతి ఇంటి నుండి పొదుపు ఖాతాల ఏర్పాటుకు జనం వస్తారని ఎదురుచూశారు. ఒక్కరు..ఒక్కరంటే ఒక్కరూ రాలేదు బ్యాంకుకు.

మీటింగు ఏర్పాటు చేసినా రావడం మానేశారు జనం. గట్టిగా ప్రయత్నం చేసి, పదిమంది చేత ఖాతాలు ఓపెన్ చేయించేటప్పటికి తలప్రాణం అరికాళ్ళ కొచ్చింది పరమానందానికి. డబ్బు దాచిన వారిలో అందరికంటే ఎక్కువ పీతాంబరం తన కొడుకుతో దెబ్బలాడి, దాచిన ఎమౌంట్ ఐదువందల రూపాయలు!

ప్రతిరోజు పీతాంబరం బ్యాంకుకు రావడం, మేనేజరు వైపు చూసి నవ్వడం, పనిలోకెళ్లడం దినచర్యగా పెట్టుకొన్నాడు. అలా మొదటి వారంలో ఆరుసార్లు చేశాడు. ఆదివారం మేనేజర్ రాకపోయేటప్పటికీ సోమవారం కొడుకూ, కోడల్ని వెంటబెట్టుకొని బ్యాంకుకొచ్చి ''సామీ! నిన్న నువ్వు యాడికెళ్ళావ్?! అల్లాగైతే నా డబ్బు నీ దగ్గరుంచను. నాకిచ్చేయ్'' అన్నాడు.

''నిన్న ఆదివారం కదా! బ్యాంకుకు శెలవు. ఇపుడు నీకు డబ్బు అవసరమా?'' అడిగాడు పరమానందం.

''నా ఔసరం దేవుడెరుగు. పెతిరోజూ నువు కనబడతానంటేనే నా డబ్బు వుంచుతా. లేకుంటే ఇచ్చెయ్ సామీ. అసలే పట్నం వాళ్లని నమ్మేందుకు లేదు'' అన్నాడు పీతాంబరం.

ఏం చేయాలో అర్థంకాక ''నీ డబ్బు ఎక్కడికీ పోదు. నీవు, ఎప్పుడు కావాలంటే అప్పుడు తీసుకెళ్ళొచ్చు'' అని నచ్చజెప్పి పంపేందుకు రెండు గంటలు పట్టింది పరమానందానికి.

చివరకు ప్రతిరోజు పీతాంబరం రాగానే అయిదు వంద నోట్లు చూపెట్టేటట్లు ఒప్పందం కుదుర్చుకొని అప్పుడు వెళ్ళాడు.

మరుసటి రోజు పశువులు మేసే గోపయ్య వచ్చాడు. తను బ్యాంకులో వుంచిన మూడు వందలు ఇవ్వమని. ఎందుకూ?! అన్నట్లు అనుమానంగా కనుబొమ్మలు ముడివేసి 'విత్ డ్రాఫాం' పై వేలిముద్ర వేయించుకుని ఇచ్చాడు పరమానందం.

గోపయ్య డబ్బులు లెక్కించుకొని తిరిగి ''దాచండి'' అన్నాడు.

మరోఫాం ఫిల్ చేసి వేలిముద్ర తీసుకొని లోపల పెడుతూ అడిగాడు పరమానందం ''ఏంటయ్యా ఎందుకు తీసుకున్నట్టు తిరిగి ఎందుకు జమ చేస్తున్నట్టు''

''ఏం లేదు సారూ! వారానికో, నెలకో ఓసారి మీరు ఇప్పించిన బర్రెలు మీరు చూస్తారు కదా! అలాగే నా డబ్బు వుందో, లేదో నేనూ సూస్కుందామనీ..ఏమైనా మీరు పట్నంవోళ్లు. మేం అమాయకమైన పల్లోళ్లం. మా జాగరత్తలో మేం వుండాలి కదా!'' చెప్పాడు గోపయ్య.

''అదేంటయ్యా మేము పది లక్షల రూపాయలకు పైగా ఈ ఊరిలో అప్పులిచ్చాం. నీ డబ్బు తీసుకొని పారిపోతామటయ్యా'' కొద్ది కోపంతో నుదురు చిట్లించి చెప్పాడు పరమానందం.

''అదేంటిసారూ! కనికరం లేనోళ్లని నమ్మగూడదంటారు గదా!?..మీకు తెలియదా?!''

''కనికరం లేని పని మేమేం చేశాం..?''

''నోరు లేని జీవాల్ని కాల్చి వాతలు పెడ్తిరే..?''

